## క్లుప్తంగా

### 'సేవ చేయడం అదృష్టం'



సర్పంచ్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

**ములుగు రూరల్ :** గ్రామస్తులకు సేవచేయడం అదృష్టంగా భావించానని మహ్మద్‌గౌస్‌పల్లి మాజీ సర్పంచ్ గోల్కొండ శైలజసురేష్ అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానికులు సర్పంచ్ దంపతులతో పాటు పాలకవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహించి స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దామన్నారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రెయినేజీల ఏర్పాటు, పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డు ఏర్పాటు చేశామని అన్నారు. గ్రామాన్ని రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పంచాయతీగా గుర్తింపు తీసుకు వచ్చామని అన్నారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉస్మాన్, మాజీ ఉపసర్పంచ్ తిప్పారపు కవిత–కిషన్, మాజీ వార్డు సభ్యులు రాజన్న, లక్ష్మి, రవి, సాంబయ్య, అనూష, చిరంజీవి, నాయకులు ప్రశాంత్, మొగిలి, కుమారస్వామి పాల్గొన్నారు.

### పెసా గ్రామసభ



పెసా గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

**వెంకటాపురం(కె) :** మండల పరిధిలోని రామచంద్రాపురం, అంకన్నగూడెం గ్రామాల్లో బుధవారం ఇసుక రీచ్ నిర్వహణకు పెసా గ్రామసభలు నిర్వహించారు. అంకన్నగూడెం ఇసుక రీచ్ నిర్వహణను పంచాయతీ అధికారి సర్వర్ అధ్యక్షతన ఉదయం పాఠశాల ఆవరణంలో చేపట్టారు. కాగా అంకన్నగూడెం ఇసుక రీచ్ నిర్వహణను సిద్ధి వినాయక సొసైటీకి, పూజారిగూడెం ఇసుక రీచ్‌ను సమ్మక్క–సారలమ్మ సొసైటీకి అప్పగించాలని గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఐటీడీఏ భద్రాచలం పెసా ప్రత్యేక అధికారి అశోక్, ఎంపీడీఓ అడ్డూరి బాబు, వెంకటాపురం సీఐ బండారి కుమార్, ఎస్సై అశోక్, పెసా జిల్లా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, పెసా మొబలైజర్ ఇర్ప రాజు తదితరులు ఉన్నారు.

### మద్యం తాగి వాహనాలు నడపొద్దు



**వాజేడు :** డ్రైవింగ్ సమయంలో వాహనదారులు తప్పని సరిగా నిబంధనలు పాటించాలని పేరూరు ఎస్సై రమేష్ అన్నారు. మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో బుధవారం రోడ్డు భద్రతా వారోత్సవంలో భాగంగా ప్రజలకు, వాహన యజమానులకు, యువకులకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, లైసెన్స్ లేకుండా, మద్యం తాగి వాహనం నడుపొద్దని, మైనర్లు వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్, స్పీడ్ డ్రైవింగ్, రహదారిపై సర్కస్ ఫీట్లు చేయడం, ఇతర వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకు వెళ్తే జరిగే పరిణామాలను వివరించారు.

### ఆర్థికసాయం



**ములుగు :** గణతంత్ర దినోత్సవ వేడుకలో జెండా ఆవిష్కరణ ఏర్పాట్లు చేస్తూ జిల్లా కేంద్రానికి చెందిన ల్యాడ విజయ్, బోడ అంజిత్ ప్రాణాలు కోల్పోయారు. దీంతో మంత్రి సీతక్క, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదేశాలతో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్ బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇరు కుటుంబాలకు రూ.25వేల చొప్పున రూ. 50వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా రవిచందర్ మాట్లాడుతూ..బాధిత కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, ములుగు పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, ఎంపీటీసీ మావురపు తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుమన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కుక్కల నాగరాజు, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, అభినయ్, ఎల్లావుల అశోక్, ఇమ్మడి రాజుయాదవ్, రామకృష్ణతోపాటు తదితరులు పాల్గొన్నారు.

### 11న ఆత్మీయ సమ్మేళనం

**భూపాలపల్లి అర్బన్ :** ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 11వ తేదీన హనుమకొండలో నిర్వహిస్తున్నట్లు, ఉద్యోగులు హాజరై జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇనిగాల కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. కేఎల్ఎన్ కన్వెన్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు.

# గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు



వాజేడు: గుమ్మడిదొడ్డిలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు



ఏటూరునాగారం: ర్యాలీ నిర్వహిస్తున్న స్పెషలాఫీసర్, సిబ్బంది



వాజేడు: నాగారం పంచాయతీలో..



మంగపేట: మల్లూరులో..



రోడ్లను శుభ్రం చేస్తున్న మాజీ సర్పంచ్ రామ్మూర్తి

**మంగపేట :** మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను మండల స్పెషలాఫీసర్ తుల రవి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఆలేటి సుదర్శన్ బుధవారం పర్యవేక్షించారు. మండలంలోని మంగపేట, కమలాపురం, చుంచుపల్లి, కోమటిపల్లి, కొత్తూరుమొట్లగూడెం తదితర గ్రామాల్లో పర్యటించి పనులను పర్యవేక్షించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వారం రోజుల పాటు నిర్వహించే పనులపై నిర్లక్ష్యం చేయకుండా పకడ్బందీగా నిర్వహించి ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపికయ్యే విధంగా శ్రద్ధ చూపాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

**గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి**

**ఏటూరునాగారం :** మేజర్ గ్రామ పంచాయతీ ఏటూరునాగారం పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఏటూరునాగారం స్పెషలాఫీసర్ దామోదరస్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈనెల 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. చెత్తా చెదారం, రోడ్లు శుభ్రం చేయడం, మురుగు కాల్వల శుభ్రత వంటి పనులు చేయడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా శిథిలమైన భవనాలు, ఇళ్లు ఉంటే తొలగించడం జరుగుతుందన్నారు.రోడ్ల మరమ్మతులు, తాగునీటి సమస్యలు, విద్యుత్ లైట్ల పునరుద్ధరణ వంటి పనులు చేపడుతామన్నారు. ప్రజలు ఏమైనా సమస్యలుంటే వెంటనే గ్రామ పంచాయతీలోని ఫిర్యాదు పుస్తకంలో నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి, బిల్ కలెక్టర్ రవీందర్, కుమార్, వెంకన్న, లక్ష్మీనారాయణ, దయాకర్, ప్రణయ్, శ్రీను, మినాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

**వాజేడులో..**

**వాజేడు :** మండలంలోని 17గ్రామ పంచాయతీల్లో బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో నేటినుంచి పారిశుద్ధ్య పనులు చేస్తున్నారు. ఆయా పంచాయతీల పరిధిలో ర్యాలీలు నిర్వహించారు. అనంతరం చెత్తను సేకరించి గ్రామపంచాయతీ ట్రాక్టర్ల ద్వారా తరలించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు పనులు చేయాలి



గుంతలు ఏర్పడిన కల్వర్టు నుంచి వేసిన రోడ్డు

**ఏటూరునాగారం :** మండలంలోని రొయ్యూర్ నుంచి చెల్పాక మార్గంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తుడుందెబ్బ జిల్లా నాయకుడు కావుల సమ్మయ్య అన్నారు. బుధవారం మండలంలోని రొయ్యూర్ నుంచి చెల్పాకకు వెళ్లే ప్రధాన రోడ్డు నిర్మాణానికి పంచాయతీరాజ్ నుంచి రూ. 1.30 కోట్లతో చేపడుతున్నారు. చెల్పాక, అల్లంవారిఘణపురం వద్ద కల్వర్టులు కుంగిపోయి గుంతలు ఏర్పడ్డాయి. కానీ వాటిని పూడ్చకుండానే పై నుంచి కంకరపోసి ఎలాంటి రోలింగ్ చేయకుండా రోడ్డు పనులను చేస్తున్నారు. పంచాయతీరాజ్ అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై ఈ రోడ్డు పనులు చేస్తున్నారని సమ్మయ్య ఆరోపించారు. కాగా నాణ్యతగా పనులు చేయకపోతే వచ్చే వర్షాకాలంలో కొట్టుకపోయే ప్రమాదం ఉందని ఆయన ఆరోపించారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం పనులను నాణ్యతగా చేపట్టాలని కోరుతున్నారు.

# సీఎంపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



మంగపేటలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



దిష్టిబొమ్మతో నిరసన తెలుపుతున్న నాయకులు

**ములుగు రూరల్ :** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మల్లంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల అనిల్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం మల్లంపల్లిలోని జాతీయ రహదారిపై బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు గోల్కొండ రాజు, శ్రీకాంత్‌రెడ్డి, అజయ్, శ్యాం రావు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..**

**ఏటూరునాగారం :** సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బాల్క సుమన్, విజయసాయిరెడ్డిల దిష్టిబొమ్మలను కాంగ్రెస్ పార్టీ నాయకులు దహనం చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, ఎల్లయ్య, అయూబ్, ఖలీల్, నర్సింగరావు, రంజిత్, కిషోర్, భాగ్య, గౌస్, శ్రీనివాస్, వీసం నర్సయ్య, వంగపండ్ల రవి, సిరాజ్, సులేమాన్ పాల్గొన్నారు.

**బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం**

**మంగపేట :** మండల కేంద్రంలోని వైఎస్సార్ సెంటర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం దహనం చేసి నిరసన తెలిపారు. మండల కేంద్రంలో ఆ పార్టీ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి హాజరై మాట్లాడారు. అయ్యోరి యానయ్య, సెక్రటరీ తూడి భగవాన్‌రెడ్డి, బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు పెద్ది నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి కాటబోయిన నర్సింహారావు, యూత్ ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు చాద మల్లయ్య, నాయకులు నర్సయ్యగౌడ్, పందిరి మోహన్, ప్రశాంత్ పాల్గొన్నారు.



ఏటూరునాగారం: బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



ములుగు రూరల్: మల్లంపల్లిలో ..

# ప్లాస్టిక్ మహమ్మారిని తరిమికొట్టాలి




ర్యాలీ నిర్వహిస్తున్న మనం ఫౌండేషన్ సభ్యులు, లెక్చరర్లు

**ఏటూరునాగారం :** ప్లాస్టిక్ మహమ్మారిని తరిమికొట్టాలని మనం వెల్ఫేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు చౌలం శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వై జంక్షన్ నుంచి డిగ్రీ కళాశాల వరకు స్పోర్ట్స్ స్కూల్, డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలిసి మనం ఫౌండేషన్ సభ్యులు ప్లాస్టిక్‌ను నిర్మూలించాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మనం ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడారు. మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరను పురస్కరించుకుని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించాలన్నారు. ఎవరూ కూడా ప్లాస్టిక్‌ను వాడొద్దని అవగాహన కల్పించారు. కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన ఉండాలన్నారు.కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి పెద్దల నరేష్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిన్న, లెక్చరర్లు ఘన్‌సింగ్, రవీందర్, విజయలక్ష్మి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజారాం, రమణ, ఉపాధ్యాయులు తోసీఫ్, రవీందర్, సంపత్, రమేష్, రాజు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహభావం పెంపు



విజేత జట్టుకు షీల్డ్, నగదు అందజేస్తున్న సూర్య

**మంగపేట :** క్రీడలు యువతలో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సూర్య అన్నారు. మండలంలోని చుంచుపల్లి( చెంచుపల్లి)లో ఈనెల 4 నుంచి కొమురం భీం యూత్, కొమురం అబ్బాయ్య ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల స్థాయి సమ్మక్క–సారక్క వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు బుధవారం సాయంత్రం ముగిశాయి. పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా సూర్య హాజరై షీల్డులు అందజేశారు. అనంతరం సూర్యను చుంచుపల్లి మాజీ సర్పంచ్ కోరం నాగమణి, అబ్బయ్య దంపతులు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి, జిల్లా అధికారి ప్రతినిధి అయ్యోరి యానయ్య, మండల నాయకులు కోడం బాలకృష్ణ, పీఈటీ కొమురం రవికుమార్, నీరజ్‌కుమార్, వినోద్‌కుమార్, దబ్బగట్ల ప్రసాద్, కొర్నిబెల్లి గణేష్, కొమురం భీం యూత్ సభ్యులు సోలం సందీప్ పాల్గొన్నారు.

# మేడారం జాతరకు సెక్టార్ అధికారులు


- జోన్ల వారీగా కేటాయింపు

మేడారం సమ్మక్క– సారలమ్మ జాతరలో మొత్తం 8 జోన్లను సెక్టార్లుగా అధికారులు విభజించారు. అధికారులు ఆయా జోన్లు, సెక్టార్లలో అధికారులు, సహాయ సిబ్బందిని నియమిస్తూ అదనపు కలెక్టర్ వేణుగోపాల్(రెవెన్యూ) బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

– ములుగు/ఎస్ఎస్ తాడ్వాయి

**జోన్–1లో..**

- మాస్టర్ కంట్రోల్ రూం (సెక్టార్–1) చిలుకలగుట్ట టెంపుల్ ఏరియాకు ఎస్ఈ మల్లేశం ఆర్‌డబ్ల్యూఎస్, జి.రాంరెడ్డి డీఆర్‌డీఓ జనగామ, రామాంజనేయులు ఈఈ, మిషన్ భగీరథ గ్రిడ్, హనుమకొండ.
- ప్రొటోకాల్ క్యాంపు ఆఫీస్, మేడారం(సెక్టార్–2) నర్సింగారావు, డీసీఎస్ఓ, భూపాలపల్లి, రాజేందర్ డీసీఎస్ఓ, మహబూబాబాద్, టి.అరవింద్‌రెడ్డి డీసీఎస్ఓ, ములుగు.
- గద్దెల ప్రవేశంలోని గెస్ట్ హౌజ్ వైపు (సెక్టార్–3) కె.నాగేశ్వరశర్మ, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్, జనగామ, ఎన్.కర్నీలియస్, ఎస్సీ డెవలప్‌మెంట్ ఆఫీసర్, జనగామ, ఆర్.కిరణ్‌కుమార్, కోఆపరేటివ్ ఆఫీసర్, జనగామ.




- గద్దెల ప్రవేశంలోని చిలుకలగుట్ట వైపు (సెక్టార్–4) వాసుచంద్ర, ఆర్డీఓ, వరంగల్, మురళీ కృష్ణ, ఆర్డీఓ, జనగామ, ఎల్.రమేష్, ఆర్డీఓ, హనుమకొండ.
- గద్దెల ప్రవేశంలోని పోలీస్ క్యాంప్ వైపు (సెక్టార్–5) డీఎస్ వెంకన్న, ఎస్‌డీసీ, ట్రైబల్ వెల్ఫేర్, ఏటూరునాగారం, బి.చంద్రమౌళి, డీఈఈ, జనగామ మున్సిపల్.
- దేవతల గద్దెల వద్ద (సెక్టార్–6) జి.నర్సింహారావు, ఆర్డీఓ, తొర్రూరు, దేవరాజు, ఏడీ, ఎస్అండ్ఎల్ఆర్, భూపాలపల్లి.
- గద్దెల నుంచి బయటికి వచ్చే రోడ్డు–1 (సెక్టార్–7 ఏ) కె.రంగాచార్య, డీపీఓ, జనగామ, బి.మంగీలాల్, ఈఈ, ఇరిగేషన్, జనగామ, ప్రవీణ్, ఈఈ, ఇరిగేషన్, జనగామ
- గద్దెల నుంచి బయటికి వచ్చే రోడ్డు–2 (సెక్టార్–7బి) సీహెచ్ శ్రీనివాస్, డీఈఈ, పీఆర్ఎస్‌డీ, రఘునాథపల్లి, జి.రాజగోపాల్‌రావు, డీఈఈ, పీఆర్ఎస్‌డీ, స్టేషన్‌ఘన్‌పూర్, ఆర్.బాలరాజు, ఈడీ, ఎస్సీ కార్పొరేషన్, మహబూబాబాద్.
- గద్దెల సమీపంలోని తప్పిపోయిన వ్యక్తుల శిబిరాల క్యాంపు (సెక్టార్–16బి) జి.మల్లేశ్వరీ, సీడీపీఓ, తాడ్వాయి, వి.కమల, సూపర్‌వైజర్, ఏటూరునాగారం, ఎం.నాగేంద్ర, సీనియర్ అసిస్టెంట్, డీడబ్ల్యూఓ, ములుగు.
- తాగునీటి సరఫరా (సెక్టార్–26) రమేష్, డీఈఈ, మిషన్ భగీరథ, కాటారం, బి.మంగానియా, డీఈఈ, మిషన్ భగీరథ, నర్సంపేట, ఎం.చంద్రు, డీఈఈ, మిషన్ భగీరథ, పరకాల, డి.శ్వేత, డీఈఈ, మిషన్ భగీరథ, ఎల్కతుర్తి, ఈ.సునీల్, డీఈఈ, మిషన్ భగీరథ, హనుమకొండ, జె.ప్రవీణ్, డీఈఈ, మిషన్ భగీరథ, ములుగు, బి.కిరణ్, డీఈఈ, మిషన్ భగీరథ, పి.మధుకర్, డీఈఈ, మిషన్ భగీరథ, భూపాలపల్లి, జె.శ్రీనివాస్, డీఈఈ, మిషన్ భగీరథ, పరకాల, పి.జీవన్‌ప్రకాష్, డీఈఈ, మిషన్ భగీరథ, వర్ధన్నపేట, పి.సంధ్యారాణి, డీఈఈ, మిషన్ భగీరథ, ములుగు
- మీడియా (సెక్టార్–31) డీఎస్ జగన్, జాయింట్ డైరెక్టర్, ఐఅండ్‌పీఆర్, హైదరాబాద్.
- ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్ (సెక్టార్–31) ఆర్డీఓ, ములుగు, పి.ప్రసాద్, ఏఓ, కలెక్టరేట్, ములుగు, ఎం.రాజ్‌ప్రకాష్, ఎస్‌టీ, కలెక్టరేట్ ములుగు, సీహెచ్ రాజకుమారి, ఎస్‌టీ, కలెక్టరేట్ ములుగు, మేఘన, సీనియర్ అసిస్టెంట్, కలెక్టరేట్ ములుగు, పి.రామకృష్ణ, హెచ్‌హెచ్‌పీ, ములుగు, శివ శ్రీసాయి రాం, ఐటీ, ఎలక్షన్స్ విభాగం, కలెక్టరేట్ ములుగు, రాజ్యలక్ష్మి, సీఓ, ఆర్డీఓ, ములుగు, వేణు, హెచ్‌పీపీ, ములుగు, పాషాబిన్ అలీ, ఓఎస్, ఆర్డీఓ ములుగు

**జోన్–2లో..**

- ఆర్టీసీ బస్టాండ్, రెడ్డిగూడెం వైపు (సెక్టార్–8 ఏ) ఎం.వెంకట్రామ్‌రెడ్డి, డీఎంఓ, మహబూబాబాద్, కె.సూర్యనారాయణ, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్, మహబూబాబాద్, బి.శ్రీనివాసరావు, జిల్లా మైనార్టీ అధికారి,మహబూబాబాద్.
- ఆర్టీసీ బస్టాండ్, ఇంగ్లిష్ మీడియం స్కూల్ వైపు (సెక్టార్–8 బి)ఎల్.రామకృష్ణ, డీఈఈ, స్టేషన్ ఘన్‌పూర్, బి.సంపత్‌కుమార్, డీఈఈ, స్టేషన్ ఘన్‌పూర్, జి.శ్రీకాంత్, డీఈఈ, జనగామ.
- ఆర్టీసీ బోర్డింగ్ పాయింట్ (సెక్టార్–9ఏ) కుమారస్వామి, డీఈఈ, నెక్కొండ, వి.రామదాసు, నెక్కొండ
- కాటేజీలు (సెక్టార్–14) నతన్, జీఎం, టూరిజం , వరంగల్
- ఇంగ్లిష్ మీడియం స్కూల్ వద్ద ఆహారం, వసతి, వైద్య శిబిరం(సెక్టార్–15) ప్రేమలత, డీటీడీఓ, హనుమకొండ, పోచం, డీటీడీఓ, ములుగు, ఎర్రయ్య, డీటీడీఓ, మహబూబాబాద్
- రెడ్డిగూడెం పరిసరాల్లో (సెక్టార్–30) ఎ.రవికుమార్, డీఈఈ, జనగామ, పి.శ్యామ్‌కుమార్, డీఈఈ, స్టేషన్‌ఘన్‌పూర్, ఎం.సంపత్‌రావు, డీఆర్‌డీఓ, వరంగల్.
- ఆర్‌టీసీ కంట్రోల్ రూం (సెక్టార్–34) బి.రవీందర్, అసిస్టెంట్ డైరెక్టర్, మైన్స్ అండ్ జియాలజీ, వరంగల్, ఎం.అశోక్, డిస్ట్రిక్ గ్రౌండ్ వాటర్ ఆఫీసర్, వరంగల్, అశోక్, డీవైఎస్ఓ, హనుమకొండ

**జోన్ 3 (ఏ)**

- జంపన్నవాగు, నార్లాపూర్ వైపు (సెక్టార్–10) జె.శ్రవణ్‌కుమార్, డీఏఓ, భూపాలపల్లి, ఆర్. శ్రీనివాసరాజు, ఏడీఏ, భూపాలపల్లి
- జంపన్నవాగు, పడిగాపూర్ క్రాస్ బస్టాండ్ వద్ద (సెక్టార్–11) ఆత్మారాం, డీఈఈ, భూపాలపల్లి, ఎస్.లక్ష్మణ్, డీబీసీడీఓ, ములుగు, ఎన్.రమేష్, ఏఓ, ములుగు, ఎం.కళావతి, సూపర్‌వైజర్, సీడీపీఓ, తాడ్వాయి
- తప్పిపోయిన వ్యక్తుల శిబిరం–ఆర్టీసీ బస్టాండ్ (సెక్టార్–16సి) టి.విజయలక్ష్మి, సూపర్‌వైజర్, సీడీపీఓ, ఏటూరునాగారం, జె.కుమారస్వామి, సీనియర్ అసిస్టెంట్, డీడబ్ల్యూఓ, వరంగల్, వి.హేమలత, సూపరిండెంటెంట్, సీడీపీఓ, ఏటూరునాగారం.
- తప్పిపోయిన వ్యక్తుల శిబిరం–గ్రామ పంచాయతీ కార్యాలయం (సెక్టార్ –16 డి) బి.వసంత, సూపర్‌వైజర్, సీడీపీఓ, ఏటూరునాగారం , డి. పూర్ణచందర్, సీనియర్ అసిస్టెంట్, డీడబ్ల్యూఓ, భూపాలపల్లి, పి.రామకృష్ణ, హైడ్రాలజిస్ట్, డీజీడబ్ల్యూఓ, భూపాలపల్లి

**జోన్ –3 (బీ)**

- జంపన్నవాగు–గద్దెల వైపు (సెక్టార్–9 బి) ఎం.నరేందర్, సెరీకల్చర్ ఆఫీసర్, ఏటూరునాగారం, ఎస్.కుమార్, ఎంపీడీఓ, తొర్రూరు
- తప్పిపోయిన వ్యక్తుల శిబిరం–జంపన్నవాగు కమాన్ (సెక్టార్–16ఏ) ఆర్. విజయ, సూపర్‌వైజర్, సీడీపీఓ, తాడ్వాయి, చంద్రకళ, సూపర్‌వైజర్, సీడీపీఓ, ఏటూరునాగారం, కె.శంకర్, సీనియర్ అసిస్టెంట్, సీడీపీఓ, ములుగు.
- తప్పిపోయిన వ్యక్తుల శిబిరం–జంపన్నవాగు వద్ద (సెక్టార్–16ఈ) వి.సుమతి, సూపరిటెండెంట్, చిల్డ్రన్ హోం, ములుగు, మిర్జా మోహినుద్దీన్ బేగ్, సీనియర్ అసిస్టెంట్, సీడీపీఓ, ఏటూరునాగారం
- తప్పిపోయిన వ్యక్తుల శిబిరం–జీసీసీ (సెక్టార్–16 ఎఫ్) కె.ముత్తమ్మ, ఏసీడీపీఓ, వెంకటాపురం, టి.అనంతలక్ష్మి, సూపర్‌వైజర్, సీడీపీఓ, తాడ్వాయి, ఎం.భానుకిరణ్, సీనియర్ అసిస్టెంట్, భూపాలపల్లి
- ఓవరాల్ మానిటరింగ్ టీం (6) పిల్లల శిబిరం, ఈ.వి ప్రేమలత, డీడబ్ల్యూఓ, ములుగు

**జోన్–4**

- కన్నెపల్లి గ్రామం, పరిసరాల్లో (సెక్టార్–12) ఎన్. శ్రీధర్, ఏడీ, అగ్రికల్చర్, ఏటూరునాగారం, గౌస్ హైదర్, డీఏఓ, ములుగు, కె.శ్రీపాల్, ఏడీ, ములుగు
- నార్లాపూర్–కొత్తూరు (సెక్టార్–20) వి.వేణుగోపాల్, ఏడీ, జనగామ, ఎన్.శ్రీనివాసరెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్, జనగామ, బి.అనిల్‌కుమార్, డీవైఎస్ఓ, మహబూబాబాద్
- కొత్తూరు–జంపన్నవాగు బ్రిడ్జి, ఊరట్టం రోడ్డు నుంచి తూములవాగు వరకు (సెక్టార్–21) ఎం.డీ నూరుద్దీన్, ప్రాజెక్ట్ మేనేజర్, డీఆర్‌డీఏ, జనగామ, డి.ధన్‌సింగ్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, జనగామ, ఎం.నరసింహ స్వామి, డీబీసీడీఓ, మహబూబాబాద్

**జోన్–5**

- ఊరట్టం–పరిసరాలు (సెక్టార్–13) డి.క్రాంతికిరణ్, అసిస్టెంట్ బీసీడీ ఆఫీసర్, భూపాలపల్లి, టి.రామ్ సురేష్, ఏడీ, డీఆర్‌డీఏ, జనగామ, ఎ.శేఖర్, ఆర్ఐ, మైన్స్ అండ్ జియాలజీ

**జోన్–6**

- వీవీఐపీ, వీఐపీ పార్కింగ్ ఏరియాలో (సెక్టార్–17) జె.ఉదయ్, ఎంఏఓ, కొత్తగూడెం, ఎస్.తిరుపతిరెడ్డి, ఎంఏఓ, మహబూబాబాద్, బి.రామ్‌జీ, ఎంఏఓ, బయ్యారం.
- పస్రా ఫారెస్ట్ గెస్ట్ హౌజ్ (సెక్టార్–18) ఎస్.సృజన్‌కుమార్, తహసీల్దార్, గోవిందరావుపేట.
- ఆర్టీసీ టికెటింగ్ పాయింట్, తాడ్వాయి (సెక్టార్–23) కె.శ్రీనివాస్‌రెడ్డి, ఎంఏఓ, రఘునాథపల్లి, సీహెచ్ వెంకటేశ్వర్లు, ఎంఏఓ, లింగాలఘణపూర్, చంద్రకుమార్, ఎంఏఓ, స్టేషన్‌ఘన్‌పూర్
- తాడ్వాయి ఆశ్రమ పాఠశాల (సెక్టార్–28) ఎ.ఫణిచంద్ర, ఎంపీడీఓ, కన్నాయిగూడెం, ఎం.సత్యనారాయణరెడ్డి, ఎంపీడీఓ, బయ్యారం, కె.ధన్‌సింగ్, ఎంపీడీఓ, మరిపెడ.
- ప్రాజెక్ట్ నగర్ ఆశ్రమ పాఠశాల (సెక్టార్–29) జి.రవీందర్, ఎంపీడీఓ, గార్ల, బి.సురేందర్, ఎంపీడీఓ, లింగాల ఘణపూర్, ఎ.బాబు, ఎంపీడీఓ, వెంకటాపురం.
- మేడారం ట్యాంక్ (సెక్టార్–35) పి.బాలకిషన్, డీఈఈ, వరంగల్, కె.శ్రీనివాస్, డీఈఈ, పరకాల, జి.మధుసూదన్‌రెడ్డి, డీఈఈ, వరంగల్
- శివరాంసాగర్–పరిసరాల్లో (సెక్టార్–38) బి.రవీందర్, డీబీసీడీఓ, జనగామ, బి.సురేష్‌కుమార్, ఏడీఏ, వర్ధన్నపేట, ఎం.మంజుఖాన్, ఎంఏఓ, మహబూబాబాద్.

**జోన్–7,8**

- ప్రాజెక్టనగర్ నుంచి చింతల్‌క్రాస్, నార్లాపూర్ గ్రామం వరకు (సెక్టార్–19) ఎ.గణేష్, డీఈఈ, సంగెం, పి.కిరణ్‌కుమార్, డీఈఈ, రాయపర్తి, సురేష్, జీఎం, డీఐసీ, భూపాలపల్లి
- చింతల్ జంక్షన్ బస్టాండ్ (సెక్టార్–22) జె.రాజలింగం, డీఈఈ, జనగామ, సీహెచ్ శ్రీనివాస్, రఘునాథపల్లి, బి.రాజగోపాల్,స్టేషన్‌ఘన్‌పూర్.
- నార్లాపూర్ గ్రామం, బయ్యక్కపేట (సెక్టార్–25) కె.శ్యామ్‌సుందర్, ఎంపీడీఓ, చిన్నగూడురు, మహబూబాబాద్, జి.నరసింహమూర్తి, ఎంపీడీఓ, మల్హర్, ఎ.రవీంద్రనాథ్, ఎంపీడీఓ, మహదేవ్‌పూర్.

**మూడు ప్రత్యేక బృందాలు**

- బి.శివకుమార్, తహసీల్దార్, వెంకటాపూర్, సీహెచ్ శ్రీనివాస్, ఎంపీడీఓ, వెంకటాపూర్, సిబ్బంది ఆధ్వర్యంలో రామప్ప దేవాలయంలో భక్తులకు మెరుగైన దర్శనాలు కలిగేలా ఏర్పాట్లు చేస్తారు.
- ఎండీ.ఖాజా మొహినుద్దీన్, తహసీల్దార్, ఏటూరునాగారం, ఎంపీడీఓ, ఏటూరునాగారం, సిబ్బంది ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్, ఐటీడీఏ ఆఫీస్ వద్ద ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తుంటారు.
- బి.వీరస్వామి, తహసీల్దార్, ఎంపీడీఓ, మంగపేట, సిబ్బంది ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్, మంగపేటలలో ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తుంటారు.

**ములుగు ఆర్డీఓ పర్యవేక్షణలో..**

- గట్టమ్మ గుడి, ములుగు (సెక్టార్–24) ఎన్.విజయభాస్కర్, తహసీల్దార్, ములుగు, ఎండీ ఇక్బాల్, ఎంపీడీఓ, ములుగు, ఎం.తిరుపతి, ఆర్ఐ, మైన్స్ అండ్ జియాలజీ, ములుగు
- జంగాలపల్లి క్రాస్ (సెక్టార్–27) ఎం.సంతోష్, ఎంఏఓ, ములుగు
- లక్నవరం సరస్సు (సెక్టార్–36) శ్రీనివాస్, డీఈఈ, ఇరిగేషన్, ములుగు
- రామప్ప (సెక్టార్–37) శివకుమార్, తహసీల్దార్, వెంకటాపూర్, కళ్యాణి, ఎంఏఓ, వెంకటాపూర్, సీహెచ్ శ్రీనివాస్, ఎంపీడీఓ, వెంకటాపూర్